క్లుప్తంగా

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్ : న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గడియారం సెంటర్‌లో బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శివలీల, కాజోసు కృష్ణమాచారి, బండమీద అంజయ్య, శ్రీనివాస్, సులేమాన్, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఫిర్యాదు

నల్లగొండ రూరల్: మండలంలోని నర్సింగ్‌బట్ల గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఎంపీటీసీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నర్సింగ్‌బట్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సైదులు, వెంకన్న, మహేష్‌లు నల్లగొండ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పేదలకు పంచగా మిగిలిన భూమిని గ్రామ ఎంపీటీసీ ఆక్రమించుకున్నాడని ఆరోపించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న రాంబాబు, మోహన్‌రెడ్డి

కనగల్: మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన సంపంగి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.10వేల ఆర్థికసాయాన్ని మంగళవారం మాజీ సర్పంచ్‌లు బొగరి రాంబాబు, బిక్షపాటి మోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నామ శ్రీనివాస్, మర్రి మల్లికార్జున్, నర్సింహ, గోపాల్ తదితరులున్నారు.

ఎన్ఎస్‌యూఐ నాయకులకు సన్మానం



ఎన్ఎస్‌యూఐ నాయకులను సన్మానిస్తున్న మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: నూతనంగా ఎన్నికైన ఎన్ఎస్‌యూఐ నాయకులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ప్రెసిడెంట్ పులుసు నాగార్జునగౌడ్, ప్రధాన కార్యదర్శి మర్రిగడ్డ మహేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు కొండ శరత్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, 41వ వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు సత్కారం



విద్యార్థినులను సన్మానిస్తున్న యువజన సంఘం సభ్యులు

నాంపల్లి : మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి నవ్య, పల్లేటి ఆఫియా ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించారు. విద్యార్థులను స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యుడు నాంపల్లి సతీష్, పోలగోని అంజయ్య, చింతపల్లి శ్రీను, జగన్, బొల్లం శ్రీకాంత్, పంగ లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డికే ఎమ్మార్పీఎస్ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్య

నల్లగొండ టౌన్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు, కోర్‌కమిటీ సభ్యులు కత్తుల తులసీదాస్, మేడి నర్సింహ, పుల్లెంల యాదమ్మ, లక్ష్మణ్, నాగయ్య, ఎర్రోల శ్రీనివాస్, గిరి, వెంకన్న, జానయ్య, శ్రీనివాస్, యాదయ్య, శ్రీను, నాగరాజు, మల్లేష్, సైదులు పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్ పూర్తయ్యేనా!

- అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిలిచిన పనులు
- నిధులు విడుదల కాకపోవడంతో చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- మరో సంస్థకు పనులు అప్పగించిన అధికారులు



నిలిచిపోయిన నకిరేకల్ పట్టణంలోని సమీకృత మార్కెట్ పనులు



రోడ్డు మీద కొనసాగుతున్న కూరగాయల విక్రయాలు

నకిరేకల్ : ప్రజలందరికీ ఒకేచోట మాంసం, చేపలు, కూరగాయలు అందుబాటులో ఉండేలా నకిరేకల్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులు ఆరు మాసాలుగా నిలిచిపోయాయి. దీంతో ఈ మార్కెట్ నిర్మాణం అసలు పూర్తవుతుందా లేదా అనే సందేహం అటు ప్రజల్లో, ఇటు చిరు వ్యాపారుల్లో నెలకొంది. నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ మున్సిపాలిటీలోని మూసీ రోడ్డులో రూ.6.30 కోట్ల వ్యయంతో సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ మార్కెట్ నిర్మాణం కోసం 2021 జూన్ 15వ తేదీన గత పాలకులు శంకుస్థాపన చేసిన విషయం విదితమే. పనులు ప్రారంభించి దాదాపు మూడేళ్లు కావొస్తున్న పురోగతి కనిపించడం లేదు. రెండు సముదాయాలను నిర్మించాల్సి ఉండగా కేవలం రెండు బ్లాక్‌ల నిర్మాణాలకు మాత్రమే స్లాబ్ వేశారు.

రోడ్లమీదనే వ్యాపారం..

సుమారు 40 వేల పైచిలుకు జనాభా ఉన్న నకిరేకల్ పట్టణంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వివిధ అవసరాలకు కోసం ప్రజలు నిత్యం వస్తూనే ఉంటారు. అయితే నకిరేకల్‌లో కూరగాయల వ్యాపారంతోపాటు మాంసం, చేపల విక్రయాలు కూడా రోడ్ల మీదనే సాగుతున్నాయి. దీంతో మున్సిపాలిటీలో వెజ్, నాన్ వెజ్ ఒకేచోట లభించేలా గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ మార్కెట్‌లో మొత్తం మూడు బ్లాక్‌లు నిర్మించాలి. గత అగ్రిమెంట్ ప్రకారం 48 షాపులు నిర్మించాల్సి ఉండగా తాజాగా మారిన అగ్రిమెంట్ ప్రకారం 68 షాపులకు పెరిగాయి. ఇప్పటివరకు రెండు బ్లాక్‌లు కేవలం స్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారు.

2021 జూన్‌లో అగ్రిమెంట్..

నకిరేకల్‌లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ కోసం తొలి విడతలో స్టేట్ బడ్జెట్ కింద రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రెండో విడతలో మరో రూ.4.30 కోట్లు మంజూరయ్యాయి. మార్కెట్ నిర్మాణం కోసం 2021 జూన్‌లో ఓ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకుని పనులు చేపట్టారు. అయితే గత ప్రభుత్వం తొలి విడతలో మంజూరైన నిధులు విడుదల చేయకపోవడంతో రెండు బ్లాక్‌ల వరకు నిర్మించి వదిలేశారు. సదరు కాంట్రాక్టర్ చేసిన పనులకు ఒక్క పైసా కూడా నిధులు విడుదల కాకపోవడంతో పనులు చేయలేనని చేతులెత్తేశాడు. దీంతో మున్సిపల్ అధికారులు 60/సీ జీఓ ప్రకారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు చేపడుతున్న ఎస్‌కేఆర్ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఈ మార్కెట్ నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్ ఇంకా పూర్తి కాలేదు. దీంతో సమీకృత మార్కెట్ నిర్మాణం అసలు పూర్తవుతుందా లేదా అనే చర్చ మొదలైంది.

నిధులు విడుదల కాలేదు



నకిరేకల్‌లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే నిలిచిపోయాయి. మొదటి విడతగా పనులు చేసినవాటికి రూ.80 లక్షల బిల్లులు చేసి ప్రభుత్వానికి పంపాం. ఆ నిధులు ఇంకా విడుదల కాలేదు. దీంతో మొదట అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేనని చేతులెత్తేశాడు. ప్రభుత్వ జీఓ ప్రకారం నకిరేకల్‌లో మున్సిపల్ పనులు చేస్తున్న ఎస్‌కేఆర్ సంస్థకు నిర్మాణ పనులు అప్పగించాం. సైట్ కూడా వారికి అప్పగించాం. అగ్రిమెంట్‌కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. పనులు చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే ఎన్నికల తరువాత మొదలుపెడతాం.

– గౌతం, ఏఈ, నకిరేకల్ మున్సిపాలిటీ

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్ : ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో ఉపాధి కూలీలను ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నాయకులు

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, బెజవాడ సైదులు, అంజన్‌కుమార్, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, ప్రవీణ్, చెరుకు యాదగిరి, చెరుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

కేతేపల్లి: లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేతేపల్లి, కొండకిందిగూడెం, భీమారం, కొర్లపహాడ్, చీకటిగూడెం, ఇనుపాముల తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జటంగి వెంకటనర్సయ్యయాదవ్, జటంగి ముత్తయ్య, ఎ.మహేందర్‌రెడ్డి, అల్లి అంజన్‌కుమార్‌యాదవ్, బీరం జాన్‌రెడ్డి, ఎస్.మంగమ్మ, ఎ.నాగచారి, మట్టి సాల్మన్, బయ్య ముత్తయ్య, జటంగి సైదులు, జటంగి మల్లయ్య పాల్గొన్నారు.

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చాడ సురేశ్‌రెడ్డి, గౌర వీరయ్య, శివరాజు, సైదులు, సోమయ్య, భిక్షం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నార్కట్‌పల్లి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీలను, దుకాణదారులను కలిసి చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, వరాల రమేష్, పున్నంరాజు యాదగిరి, రేగట్టె నవీన్‌రెడ్డి, రేగట్టె నర్సిరెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, మల్ల శంకర్, కుకుట్ల చంద్రయ్య, గణేశ్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్



కట్టంగూర్ : రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

కట్టంగూర్ : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కట్టంగూర్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు పోగుల నర్సింహ, వడ్డె సైదిరెడ్డి, పసుల సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, గాజుల బుచ్చమ్మ, రెడ్డిపల్లి మనోహర్, అంతటి శ్రీను, చెవుగోని జనార్దన్ సైదులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించండి

చండూరు : ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చామలపల్లి, తుమ్మలపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, ఉపాధ్యక్షుడు కురిపాటి సుదర్శన్, వెంకటమ్మ, వెంకటయ్య, మేక కరుణాకర్‌రెడ్డి, కాటం దేవేందర్, గుండెల శ్రవణ్, కురుపాటి లక్ష్మయ్య, కాశిమళ్ల అనిల్, జక్కల రాములు, అద్దంకి కిరణ్, జక్కల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండలకేంద్రం కేతేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెరువులో ఉపాధి పనులు చేసే కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, దండు వెంకటేష్, టి.వెంకట్ గౌడ్, ఎం.విజయరాణి, పెరిక ప్రభాకర్, పాపయ్య, మహేష్, సైదులు, శంభయ్య, వెంకటేష్, అరుణ్, సోడయ్య, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి: మండలంలోని బి వెల్లంల హైస్కూల్‌లో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం ఆత్మీ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామోజు నాగాచారి, బొడిగ స్వామి, మిర్యాల రఘువరన్, శంకర్, జ్యోతి, మాధవి, శంకర్, బింగి శ్రీను, శ్రీకాంత్, శ్రవణ్‌కుమార్, నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. ఈదురు గాలుల బీభత్సం

నల్లగొండ రూరల్: ఈదురు గాలులు, అకాల వర్షాలకు నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 64 ఎకరాల్లో 17 మంది మామిడి రైతులకు పంట నష్టం జరిగింది. 107 ఎకరాల్లో 55 మంది రైతుల నిమ్మ చెట్లు కూలిపోయాయి. అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు.

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంతోపాటు మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు పలువురి ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. ఒకవైపు ఈదురు గాలులు, మరోవైపు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పట్టణంలోని పలు వార్డులతోపాటు గ్రామాల్లో తాటి కమ్మలతో వేసిన పందిళ్లు గాలికి ఎగిరిపోయాయి. చెట్ల కొమ్మలు విరిగాయి. పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. పండ్ల తోటల చెట్ల కొమ్మలు విరగడంతో రైతులకు నష్టం వాటిల్లింది.

కూలిన చెట్లు

శాలిగౌరారం: మండలంలో మంగళవారం సాయంత్రం బలమైన ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. ఈదురు గాలుల ధాటికి మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు కూలిపోయాయి. మండలంలో సుమారు రెండు గంటలు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



నల్లగొండ రూరల్ : నక్కలపల్లిలో నేలరాలిన మామిడికాయలు



నకిరేకల్ : సుందరయ్యనగర్‌లో ఈదురు గాలులకు ఎగిరిపోయిన ఇంటి పైకప్పు

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నల్లగొండ రూరల్ : మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం నల్లగొండ మండలంలోని పెద్దసూరారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడారు. మెజార్టీ ఇచ్చిన గ్రామాలను మంత్రి దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, రమాదేవి, తిప్పర్తి మాజీ వైస్ ఎంపీపీ పెండెం అరుణ, పిల్లి యాదగిరి, వెంకటరాంరెడ్డి పాల్గొన్నారు.

రఘువీర్ గెలుపునకు కృషి చేయాలి

కనగల్: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, మాజీ జెడ్పీటీసీలు మండడి రాంచంద్రరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మంగళవారం కనగల్, లచ్చుగూడెం, అమ్మగూడెం గ్రామాల్లో వారు గడపగడప తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, గోగు యాదయ్య, పగిడిపాటి సత్తయ్య, ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గోని నరేష్, మండల కేవీఆర్ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలె విజయ్‌కుమార్, కొండ ఏడుకొండలు, కొండ సాయికుమార్, గండమల్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారివెంట గానుంతల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గుండబోయిన నరసింహ, పానుగోడు మాజీ ఎంపీటీసీ పర్సనబోయిన రాజీవ్, కానుగు లింగస్వామి, కందుల సైదులు, అక్రం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రంగులు మార్చేవారిని తిరస్కరించండి

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య

నకిరేకల్: రంగులు మార్చే నాయకులను తిరస్కరించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు కృషి చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన సీపీఎం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మతోన్మాద బీజేపీని, అవినీతికర కాంగ్రెస్‌ను ఓడించాలని కోరారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, అరుణ జ్యోతి, మేకల అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, సత్తయ్య, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం

నాంపల్లి: దేశంలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాపురం, నర్సింహులగూడెం, చిట్టంపహాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య పరిరక్షణకు పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల కోడ్‌తో రైతుబంధు ఆలస్యం'

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సకాలంలో రైతులకు రైతు బంధు జమ చేయలేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి డానియేల్ అన్నారు. మంగళవారం పట్టణంలో ప్రచారం నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతుబంధు డబ్బులు వ్యవసాయశాఖ అధికారుల ఖాతాల్లో ఉన్నాయన్నారు. రైతులందరికీ ఆగస్టు 15నాటికి రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు రామలింగయ్య, బాలు, వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి



నినాదాలు చేస్తున్న గోపగాని మాధవి, తదితరులు

నల్లగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. కర్ణాటకలో దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణకు ఎన్డీఏ కూటమి జేడీఎస్ ఎంపీ టికెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎంపీ కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో ఆమె మాట్లాడారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూపాఅశోక్‌సుందర్, నాగమణిరెడ్డి, మారెపల్లి నాగరాణి, కార్యదర్శి ఎస్కే జాను, జక్కల లలిత, జానకి, కీర్తి, సువర్ణ, పుష్పలత, రుక్మిణి, మహంకాళి, సదాలక్ష్మి, నిర్మలాదేవి, జుబేదా, రజిత, పద్మ, స్వరూపరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండాలి

మిర్యాలగూడ : నియోజవకర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతోపాటు ఎమర్జెన్సీ లైట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల కోసం తీసుకొచ్చిన ఎమర్జెన్సీ లైట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎంఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాల్లో కూలర్లు, స్టాండింగ్ ఫ్యాన్లు, తాగునీరు, మజ్జిగ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. హోం ఓటింగ్ ఇంకా 35 ఓట్లు మిగిలి ఉన్నాయని వారికి ఈనెల 8న ఓటింగ్ ఉంటుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్లు హరిబాబు, జవహర్, సురేష్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్నలు ఉన్నారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



తిప్పర్తి మండలంలో పాశం రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు



కనగల్ : మంత్రి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

నల్లగొండ: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నల్ల గొండ మండలం కొత్తపల్లి గ్రామం నుంచి 120 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వజ్జ రమేష్, పిల్లి రమేష్‌యాదవ్, వజ్జ సత్యనారాయణ, పాలడుగు అజయ్, పగిడి విఘ్నేశ్వర్, జిల్లపల్లి నాగరాజు, బోధన రామిరెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, ఏదుళ్ల భగవంతురెడ్డి, రామచంద్రు, రమేష్, వెంకన్న, వేణు, యాదయ్య, నగేష్ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

కనగల్ : మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ తలారి జగాల్, మాజీ సర్పంచ్ తలారి కరుణశ్రీరవీందర్ మరికొంత మంది బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓర్సు పెంటయ్య, నంద్యాల లక్ష్మారెడ్డి, జెట్టి శ్యాంసుందర్‌యాదవ్, కొప్పుల జాన్‌రెడ్డి, నంద్యాల రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. మంగళవారం సిలార్‌మియాగూడెం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచులు రొట్టెల రమేష్, జాకటి మోష, మాజీ ఎంపీటీసీ లోడింగ్ ఎంకన్న కిన్నెరా అంజి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి సంజీవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రమాద నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా సర్వారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్ పుల్లపట్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.